@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || మంగళవారం 14, జనవరి 2024 || పేజీలు: 04



## 'మాదిగ మహావీరుడు'

# మందాకృష్ణ మాదిగ

## ఎంఆర్‌పిఎస్‌తో మాదిగకులాల్లో పెరిగిన ఆత్మగౌరవం



**మాంకలి తరుణ్**
**(చీఫ్ ఎడిటర్, ఫోకస్‌న్యూస్ )**
**సెల్: 9848488596**

- డప్పు దండోరాతో వ్యతిరేకుల గుండెల్లో దడపుట్టింది
- ఫలించిన ముప్పై ఏండ్ల ఎమ్మార్పీఎస్ పోరాటం
- ఏబీసీడీ వర్గీకరణకు మేధావులు, ప్రజాస్వామిక వాదుల మద్దతు
- ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను శాస్త్రీయ పద్ధతిలో అమలుచేయాలని ముక్తకంఠంతో మేధావుల సదస్సు
- అన్ని రాజకీయ పార్టీలు సానుకూలం
- దళితుల్లో ఉప కులాలకు కోటా రాజ్యాంగబద్ధమే
- వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉంది
- సుప్రీమ్ కోర్టు గ్రీన్ సిగ్నల్
- 6-1 మెజారిటీతో తీర్పు వెల్లడి
- సీజే చంద్రచూడ్ బెంచ్ 565 పేజీల తీర్పు
- ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం
- ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్షడప్పులతో దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన
- ఇప్పటి వరకు ఎమ్మార్పీఎస్ సాధించిన సామాజిక విజయాలు

హైదరాబాద్, నేటి ఫోకస్‌న్యూస్-జనవరి13:

దళితులు అంటే ఒక్క కులం కాదని ఇందులో 59 కులాలున్నాయి. వీటిలో హెచ్చుతగ్గులు, ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లు గడిచినా.. ఈ 59 కులాలలో ఒకటి, లేక రెండు కులాలు మాత్రమే ఎస్సీ రిజర్వేషను ఫలాలను అనుభవిస్తున్నట్లు గణంక లెక్కలు చెబుతున్నాయి. మిగతా కులాలు ఎందుకు ఆ ఫలాలను అనుభవించవద్దు అనే ప్రశ్న ముప్పై ఏండ్ల క్రితం తలెత్తింది. ఆ ప్రశ్నకు జవాబు రాబట్టుట కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) అనే బీజంను మంద కృష్ణ మాదిగ 1994 జూల్కె 7న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుముడి అనే గ్రామంలో 13 మంది స్థానిక మాదిగ యువతతో మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్‌ను స్థాపించారు. ఆకలి, అణచివేత, అవమానం,ఆత్మగౌరవాల నుండే పోరాటాలు, ఉద్యమాలు పుడుతాయి.అదే ఇక్కడ జరిగింది. ఇలా మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటాలు, అనేక బలిదానాలు,వేలాది కేసులు, భారీ బహిరంగ సభలు, నిరాహార దీక్షలు, చైతన్య యాత్రలు, ఏళ్లు గడుస్తున్నా వెనుకడుగు వేసిందే లేదు! గమ్యం చేరేదాకా తగ్గేదే లేదు. అంటూ మంద కృష్ణ మాదిగ వర్గీకరణే ఏకైక లక్ష్యమంటూ ఏమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. షెడ్యూల్డ్ కులాల జాబితాల్లో ఉన్న వారందరికీ సమానంగా రిజర్వేషన్ ఫలాలు అందించడానికి ఎమ్మార్పీఎస్‌ను ఆవిర్భవింప చేసినామని మంద కృష్ణ మాదిగ పలు సభలలో నొక్కి చెప్పడం జరుగుతుంది. కారంచేడు దుర్మార్గాన్ని నిరసిస్తూ ఏర్పడిన దళిత మహాసభలో మాదిగలకు తగిన ప్రాధాన్యత లభించడం లేదంటూ నాయకత్వాన్ని విజయకుమార్ ప్రశ్నించారు. ఆ తర్వాత ఒంగోలు వేదికగా జరిగినశక్తి ప్రదర్శన్ సమావేశంలో విజయ కుమార్‌ను దళిత మహాసభ నాయకులు వేదిక మీదకు ఆహ్వానించకుండా అవమానించారని ఒంగోలుకు చెందిన సామాజికవేత్త కత్తి కల్యాణ్ వివరించారు.అదే సభలో పాల్గొనడానికి వచ్చిన మంద కృష్ణను కలిసిన విజయకుమార్ విద్య, ఉద్యోగ అంశాలలో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై మంద కృష్ణతో సుదీర్ఘంగా చర్చించారు. జనాభాలో ఎక్కువగా ఉన్న మాదిగలకు రిజర్వేషన్ మిగతా 2లో..



## శుభాకాంక్షలు

సంక్రాంతి పర్వదినం పర్వదినం సందర్భంగా 'నేటి ఫోకస్‌న్యూస్' పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

- మాంకలి తరుణ్
(నేటి ఫోకస్‌న్యూస్)
-చీఫ్ ఎడిటర్

పండుగ సందర్భంగా మంగళవారం 'నేటి ఫోకస్‌న్యూస్' కార్యాలయానికి సెలవు. బుధవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 16వ తేదీ గురువారం.

## కౌశిక్‌రెడ్డి అరెస్ట్!

- హుజూరాబాద్ ఎమ్మెల్యే హైదరాబాద్‌లో అదుపులోకి
- కలెక్టరేట్‌లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై దాడికి
- యత్నించారంటూ కరీంనగర్‌లో కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదులు
- 4 కేసులు.. కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు పోలీసులు

2



## పెట్టుబడంటే

# తెలంగాణే

- అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించాలి
- పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రానికి పేరు..
- దావోసలో మరిన్ని కంపెనీలను ఆకర్షించాలి
- పరిశ్రమల శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి..
- నిరుటి దావోస్ ఒప్పందాల కార్యరూపంపై సంతృప్తి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:

"పెట్టుబడులంటేనే తెలంగాణ అనేలా ఉండాలి. అందుకు తగ్గట్లుగా మన ప్రణాళికలను రూపొందించాలి. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఇప్పటికే దేశంలో అందరి దృష్టిని తెలంగాణ ఆకర్షిస్తోంది. విదేశీ కంపెనీలు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉంది. దావోస్ పర్యటన సందర్భంగా.. ప్రపంచ ఆర్థిక సదస్సు (డబ్ల్యూఈఎఫ)లో మరిన్ని కంపెనీలను ఆకర్షించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నెల 20 నుంచి దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫకు ఆయన వెళ్లనున్నారు. అంతకంటే ముందు సింగపూర్‌లో పర్యటిస్తారు. ఈ నేపథ్యంలో.. గత ఏడాది దావోసలో జరిగిన డబ్ల్యూఈఎఫ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలు, వాటి పురోగతిపై సోమవారం తన నివాసంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ఏడాది దావోస్ ఒప్పందాల మేరకు ప్రాజెక్టులు ఏయే దశల్లో ఉన్నాయి? ఎన్ని ప్రారంభమయ్యాయి? అనే వివరాలను సీఎం రేవంత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తోందన్నారు. "ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలో జరిగిన అభివృద్ధి పనులు తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయి. తొలి మిగతా 2లో..




నేటి ఫోకస్ న్యూస్
మంగళవారం 14, జనవరి 2024

# 'మాదిగ మహా వీరుడు'
# మంద కృష్ణ మాదిగ

(మొదటి పేజీ తరువాయి..)

ఫలాలు అందడంలో తలెత్తుతున్న నష్టాన్ని వివరించారు. ఈ సంఘటన ఎమ్మార్పీఎస్ ఏర్పడడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇక అప్పటి నుండి ఎమ్మార్పీఎస్‌ను మంద కృష్ణ మాదిగ తన ఉద్యమాన్ని వేవగంతం చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని%య%ట్నన హైదరాబాద్ భారీ బహరంగ సభ ఏర్పాటు చేసి దానిని విజయవంతం చేసి అన్ని రాజకీయపార్టీలలో, మేధావుల, ప్రజాస్వామిక వాదుల, ప్రజల దృష్టిలో పడి న్యాయమైన డిమాండ్ చర్చకు తెరలేపాడు మంద కృష్ణమాదిగ. అప్పటి వరకు మాదిగ కులం పేరు చెప్పుకునేందుకు నామూషీగా (అవమానంగా) ఫీలయ్యే మాదిగలు ధైర్యంగా తాను మాదిగ కులంకు చెందిన వాడిని అని చెప్పుకుంటున్నారు. ఇది మంద కృష్ణ మాదిగ సాధించిన మొదటి విజయంగా చెప్పవచ్చు. ఇక అప్పటి నుండి ఆ కులం వారు పేరుకు చివరన మాదిగ అని పెట్టుకోవడం శుభపరిణామంగా భావించవచ్చు.

## హామీ ఇచ్చిన బీజేపీ మాట నిలబెట్టుకుంది

భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మందకృష్ణ మాదిగ పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు పెట్టాలని ఆ పార్టీని కోరుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో సహా బీజేపీ అగ్రనేతలు వెంకయ్యనాయుడు, కిషన్ రెడ్డి లాంటి వారు వర్గీకరణకు హామీ ఇచ్చారు. మరో వైపు, తెలంగాణ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కేంద్రానికి పంపింది. అయినా కేంద్ర ప్రభు త్వం ఇప్పటి వరకు సమస్యను పరిష్కరించ లేదు. తాజాగా హైదరాబాద్‌లో మాదిగ విశ్వరూప సభలో తాము ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రధాన మంత్రి మోదీ హామీ ఇవ్వడం మాదిగ సామాజిక వర్గానికి కొంత ఊరట లభించింది. వచ్చే నెలలో పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెడతారనే ఆశతో మాదిగ సామాజిక వర్గం ఉంది. అయితే దానిని రాజ్యాంగ పరిధిలోకి మళ్లి దేశ అత్యున్న న్యాయస్థానమైన సుప్రీం కోర్టుకు అప్పగించింది. సీజే జస్టిస్ చంద్రచూడ్ బెంచ్ 565 పేజీల తీర్పు వెలువరించింది. ఆయన నేతృత్వంలో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసింది. మెజారిటీ తీర్పును వెలువరించింది. ఎస్సీలంతా ఒకే స్థాయిలో లేరని, అందులో సామాజికంగా, విద్యాపరంగా మరింత వెనుబడిన వర్గాలు ఉన్నాయని, వాటిని పైకి తీసుకురావడానికి ఎస్సీ వర్గీకరణ చేయడానికి రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగానే ఆ అధికారం ఉందని చరిత్రాత్మక తీర్పులో పేర్కొంది. దాంతో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్లలో ప్రత్యేక కోటా ఇచ్చేందుకు మార్గం సుగమమైంది. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను శాస్త్రీయ పద్ధతిలో అమలుచేయాలని మాదిగ మేధావుల వేదిక సదస్సు ముక్తకంఠంతో నినదించింది.

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను శాస్త్రీయ పద్ధతిలో అమలుచేయాలని మాదిగ మేధావుల వేదిక సదస్సు ముక్తకంఠంతో నినదించింది. మాదిగ మేధావుల వేదిక, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్తంగా ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆవరణలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభ నిర్వహించింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా ఉమ్మడి ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్, తెలంగాణ శాసనమండలి సభ్యుడు ప్రొ. కోదండరాం, సామాజికవేత్త హరగోపాల్, సీనియర్ పాత్రికేయులు, కె.శ్రీనివాస్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, నాగేశ్వర్, లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ ప్రజాగాయని విమలక్క, కవి నందిని సిధారెడ్డి, పృధ్వీరాజ్‌యాదవ్, ప్రొ. సూరేపల్లి సుజాత, నల్గొండ గద్దర్ నర్సిరెడ్డి, తెలంగాణ విఠల్, ఇస్మాయిల్, సామాజిక విశ్లేషకుడు ప్రొ. కె. నాగేశ్వర్ కులనిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు అభినవ్ తదితరులు సదస్సులో మాట్లాడారు. ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీం సభాధ్యక్షత సాగిన ఈ కార్యక్రమంలో యువ కవులు, కళాకారులు మిట్టపల్లి సురేందర్, పసునూరి రవీందర్, నలిగంటి శరత్, బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్షడప్పులతో..

అంతిమ పోరాటంగా మాదిగల అస్తిత్వమైన డప్పుతో ఫిబ్రవరి 7న మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని చెప్పారు. ఈ దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మంద కృష్ణ మాదిగ పిలుపు నిచ్చారు.

## మంద కృష్ణ మాదిగ జననం, ఉద్యమ ప్రస్థానం..

తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా కేంద్రంలోని శాయంపేట ప్రాంతం మాదిగ కులంలో 1965 జూలై7 జన్మించారు. తల్లిదండ్రులు ఈయనకు పెట్టిన పేరు ఎల్లయ్య. మొదటి నుండి సామాజిక స్పృహకల్గిన వ్యక్తి. తోటి స్నేతులకే కాక ఇతరులను ఎవరైన అకారణంగా నిందించిన కులం పేరు దూషిస్తే ఎదురించి ప్రశ్నించే స్వభావం ఉన్న వ్యక్తి మంద కృష్ణ మాదిగ. 1980వ దశకంలో వరంగల్‌లో కుల వ్యతిరేక ఉద్యమకారుడిగా తన ప్రయాణాన్ని



ప్రారంభించారు. ఆయన చేసే సామాజిక కార్యక్రమాలకు అప్పట్లో పీపుల్స్ వార్ గ్రూప్ , నక్సల్కెట్ వర్గం నుంచి మద్దతు లభించింది. ఇలా కొంత కాలం పీపుల్స్‌వార్ పార్టీలో పనిచేసిన తర్వాత కొన్ని కారణాల చేత పార్టీని వదలి, చట్టపరమైన మార్గాల ద్వారా అట్టడుగు దళిత వర్గాల హక్కులను పొందేందుకు నక్సలిజాన్ని విడిచిపెట్టాడు. అయితే పార్టీలో మంద కృష్ణ మాదిగకు కిషన్ అనే పేరు పెట్టి పిలిచేవారట. నక్సల్కెట్లతో విడిపోయిన తరువాత, మంద కృష్ణ విస్తృత దళిత ఉద్యమంలో చేరాడు అయి కారంచేడు ఇతర దళిత ఉద్యమాల సమయంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో కేజీ సత్యమూర్తిని కల్సిన సందర్భంలో పీపుల్స్‌వార్ పార్టీలో పనిచేసిన కాలంలో తనకు కిషన్ అని పేరు పెట్టి పిలిచే వారని చెప్పగా సత్యమూర్తికి సరిగా వినపడక కృష్ణ అని పిలవడం జరిగింది. దీంతో అప్పటి నుండి కృష్ణగా దళిత ఉద్యమాలు, ఇటు ఎమ్మార్పీఎస్ ఉద్యమాలలో కూడ కొనసాగు వస్తుందని కొన్ని సందర్భాలలో స్వయంగా మంద కృష్ణ మాదిగ చెప్పడం జరిగింది. 1985లో కారంచేడు, 1991లో సుందూరులలో జరిగిన మారణ కాండలను వ్యతిరేకిస్తు ఏర్పాట్కెన ఉద్యమాలలో చేరి తనవంతుగా పాత్రపోషించారు . దురదృష్టవశాత్తు, మాల నేతృత్వంలోని దళిత ఉద్యమం మాదిగలు, ఇతర చిన్న వర్గాల సమాన రిజర్వేషన్ విధానాల పిలుపును పూర్తిగా అర్థం చేసుకోకపోవడం, మద్దతు ఇవ్వకపోవడంతో అతను నిరుత్సాహానికి గురయ్యాడు. అప్పుడే మంద కృష్ణ మాదిగ 1994 జూల్కె 7న ప్రకాశం జిల్లా ఈదుముడి అనే గ్రామంలో ఎమ్మార్పీఎస్‌ను స్థాపించారు.

అప్పటి నుండి మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను బలోపేతం చేస్తూ 'దండోరా' పేరుతో ఉద్యమాన్ని కొనసాగించారు. ఎమ్మార్పీఎస్ మొదటి సమావేశం 1995 మే 31న ఒంగోలులో జరిగింది. అప్పుడే ఉద్యోగ, విద్యార్థి, యువసేన, మహిళా సమాఖ్య వంటి విభాగాలను ఏర్పాటుచేసి ఉద్యమాన్ని మరింత ముందుకు నడిపిస్తు వస్తున్నారు. 1996 మార్చి 2న హైదరాబాద్ నిజాం కళాశాల మైదానంలో మందకృష్ణ నేతృత్వంలో సుమారు 5 లక్షల మంది మాదిగలతో తొలి రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. వర్గీకరణ పోరాటంలో ఇదో కీలక ఘట్టం. మార్చి 25న నిజాం కళాశాలలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద 80 వేల మంది మాదిగలతో ఆత్మగౌరవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ర్యాలీ అనంతరం సమావేశానికి అప్పటి సీఎం చంద్రబాబు, మాదిగ మంత్రులు హాజరయ్యారు. వర్గీకరణకు చంద్రబాబు హామీ ఇచ్చారు. 1996 సెప్టెంబరు 2న ఇందిరా పార్క్ నుంచి బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహం వరకు జరిగిన భారీ ర్యాలీలో 2 లక్షల మందికి పైగా మాదిగలు పాల్గొన్నారు. టీడీపీకి చెందిన మాదిగ ఎమ్మెల్యేల బృందాన్ని పంపి... మాదిగలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాత్రి 10 గంటలకు స్వయంగా జోక్యం చేసుకుని 45 రోజుల్లోగా విచారణ జరిపి వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కాగా, వర్గీకరణకు మద్దతుగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టేందుకు మందకృష్ణ మహా పాదయాత్ర (లాంగ్‌మార్చ్)లు నిర్వహించారు. చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లి నుంచి హైదరాబాద్‌లోని ఆయన అధికారిక నివాసం వరకు 1052 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అదే సమయంలో కమిషన్ నివేదికను సమర్పించింది. 1997లో హైదరాబాద్‌లో మహాపాదయాత్ర ముగిసినప్పుడు ప్రభుత్వం తమ డిమాండ్‌ను అంగీకరించే వరకు వెళ్లేది లేదని దండోరా నాయకులు భీష్మించారు. అయితే, కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీగా వర్గీకరిసూ టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దీనిని వ్యతిరేకిస్తూవర్గీకరణ జీవోను సవాల్ చేస్తూ మాల మహానాడు హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. సాంకేతిక కారణాలతో జీవోను కోర్టు సస్పెండ్ చేసింది. సాంకేతిక సమస్యలను సరిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఎస్సీ/ఎస్టీ కమిషన్‌ను సంప్రదించి మొత్తం సమాచారాన్ని సమర్పించింది.

1998అక్టోబరు 1నప్రభుత్వం వర్గీకరణపై ఆర్డినెన్స్ ఇవ్వాలని నిర్ణయించింది. మంత్రివర్గం అంగీకరించి గవర్నర్‌కు పంపారు. గవర్నర్ దానిని రాష్ట్రపతి అభిప్రాయానికి పంపారు. 1999 నవంబరు30న రాష్ట్రపతి వర్గీకరణకు ఆర్డినెన్స్ జారీకి అనుమతించారు. 1999 డిసెంబరు 9న గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2000 ఏప్రిల్ 1న జీవో ఇచ్చింది. మళ్లీ మాల మహానాడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వర్గీకరణ అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉందంటూ 2004 నవంబరు 5న వర్గీకరణ జీవోను కొట్టివేసింది. ఈనాలుగేళ్ల కాలంలో మాదిగలు వర్గీకరణ ఫలాలను అనుభవించారు.

## ఇక కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో..

2004 నవంబరు 16న కడప జిల్లాలోని వైఎస్ జన్మస్థలం బలపనూరు నుంచి 'చైతన్య యాత్ర' ప్రారంభించిన మంద కృష్ణ జీపులో రాష్ట్రమంతా పర్యటించారు. ప్రభుత్వం 2004 డిసెంబరు 10న ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అయినా వర్గీకరణ కల నెరవేరలేదు. బెంగళూరు నుంచి హైదరాబాద్ వరకు 'మాదిగల ధర్మ యుద్ధ మహా పాదయాత్ర', అమలాపురం నుంచి హైదరాబాద్‌కు 'తిరుగుబాటు మహాపాదయాత్ర'లు చేశారు. యాత్ర ముగింపు రోజున ఇందిరా పార్కు వద్దకు వేలాదిగా మాదిగలు తరలివచ్చారు. రాజ్యాంగ సవరణకు 24 గంటల గడువిచ్చి ధర్నా ప్రారంభించారు. వైఎస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ప్రకటించింది. 2007 మే 17న లక్షలాదిమందితో విజయవాడ సింగ్‌నగర్ స్టేడియంలో విశ్వరూప మహాసభ నిర్వహించారు. వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం కమిషన్‌కు చైర్మన్లను నియమించినా వారెవరూ బాధ్యతలు స్వీకరించలేదు. ఈ జాప్యాన్ని నివారించేందుకు మందకృష్ణ మాదిగ 2007 మే 17న సీఎం నివాసాన్ని ముట్టడిస్తామని ప్రకటించారు. పోలీసులు ఆయనను అరెస్టు చేసి గాంధీ ఆసుపత్రికి తరలించారు. దీంతో సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండిలో ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటం, ఉద్యమ తాకిడికి తట్టుకోలేని వైఎస్ సర్కార్ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 2007 మే 21న ఉషా మెహ్రాను చైర్మన్‌గా నియమించేలా చూసింది. ఆమె నివేదిక సిద్ధం చేసినా సమర్పణలో జాప్యం జరిగింది. దీనిపై ఎమ్ఆర్‌పీఎస్ మరోసారి ఉద్యమం చేసింది. జస్టిస్ ఉషా మెహ్రా 2008 మే 1న నివేదికను సమర్పించారు.

డిసెంబరు14న మంద కృష్ణ నిరాహార దీక్ష ప్రారంభించి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టినప్పుడే విరమిస్తానని చెప్పారు. కాగా, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ వర్గీకరణను సమర్థించినా తదుపరి చర్యలు తీసుకోకపోవడంతో 2009 ఫిబ్రవరి 16న విశ్వరూప మహా సభను నిర్వహించారు. ఫిబ్రవరిన 4న అసెంబ్లీని ముట్టడించారు. పార్లమెంటులో సవరణ బిల్లు ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో 2010 డిసెంబరు 4న నిజాం కళాశాలలో యుద్ధభేరి నిర్వహించారు. ఆ తర్వాత మంద కృష్ణ వర్గీకరణపై రాజ్యాంగ సవరణపై హామీ ఇవ్వాలంటూ ఆమరణ దీక్ష చేపట్టారు. అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హామీ మేరకు విరమించారు.

## వికలాంగులు, వితంతువులు, గుండెజబ్బు బాధితులకై పోరాడి సాధించిన ఫలితాలు ..

2004లో గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారులను ఆదుకోవడంలో మంద కృష్ణ మాదిగ ప్రముఖ పాత్ర పోషించారు. ఆ సమయంలో ఖమ్మం జిల్లా మధిరకు చెందిన నసీమ్ అనే బాలికకు గుండె ఆపరేషన్‌కు లక్షా 40 వేల రూపాయలు అవసరమయ్యాయి. నసీం ముస్లిం మతానికి చెందినవాడు. 25 వేలు మాత్రమే అందించిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కృష్ణ మాదిగ సహాయం కోరారు. కృష్ణ మాదిగ మిగిలిన మొత్తాన్ని అభ్యర్థించగా, వైఎస్ఆర్ తిరస్కరించారు, మిగిలిన మొత్తాన్ని స్వతంత్రంగా వసూలు చేయాలని నసీమ్‌ను కోరారు. మరింత ఒత్తిడి చేసినప్పుడు, వైఎస్ఆర్ ఈ అభ్యర్థనను మంజూరు చేయడం వల్ల ఇలాంటి డిమాండ్లకు వరద గేట్లు తెరుచుకుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు మరియు విషయం కొనసాగితే కృష్ణ మాదిగపై బెదిరింపులకు కూడా పాల్పడ్డారు.

తదనంతరం, చికిత్స జాప్యాన్ని నివారించడానికి ప్రతి ఆరు నెలలకోసారి క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ కృష్ణ మాదిగ పిల్లలతో ర్యాలీకి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు కేటాయించాలని కోరారు. పిల్లల గుండె జబ్బుల గురించి మరియు ప్రభుత్వ ప్రమేయం ఆవశ్యకత గురించి అవగాహన పెంచడానికి మాదిగ చర్యలు గణనీయంగా దోహదపడ్డాయి. ఫలితంగా, ఆగస్టు 2004లో, రాష్ట్రంలో24స్క్రీనింగ్ క్యాంపులు స్థాపించబడ్డాయి, ఇందులో 5,500 మంది గుండె జబ్బులు ఉన్న పిల్లలను గుర్తించారు. 11 ఇదిపేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను



అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క అన్ని ఆరోగ్య కార్యక్రమాల యొక్క ప్రధాన పథకం అయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపొందించడానికి దారితీసింది. 2009లో స్పీకర్‌కు చేసిన కృతజ్ఞత ప్రసంగంలో, ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, దురదృష్టవశాత్తు మరణించడానికి నాలుగు రోజుల ముందు, అసెంబ్లీలో కృష్ణ మాదిగ చేసిన కృషితో ఆరోగ్యశ్రీ స్ఫూర్తి పొందిందని అంగీకరించారు.

## వికలాంగుల హక్కుల కోసం పోరాటం

వికలాంగుల హక్కుల కోసం పోరాడేందుకు 2007లో మంద కృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి అనే సంస్థను ప్రారంభించారు . నిజాం కళాశాల మైదానంలో 'వికలాంగుల మహా గర్జన' అనే పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు . ఆంధ్రప్రదేశ్‌లో వికలాంగులకు నెలవారీ పింఛను రూ.200 మాత్రమే అందుతుండగా, తమిళనాడులో రూ.400, పాండిచ్చేరిలో చాలా ఎక్కువగా ఉందని కృష్ణ మాదిగ సూచించారు. తమ డిమాండ్లను తెలియజేయడానికి, కృష్ణ మాదిగ మరియు సుమారు 2,000 మంది వికలాంగులు బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసనకు వచ్చారు.

2012లో విశాఖపట్నంలో విహెచ్‌పీఎస్ 'వికలాంగుల పోరు యాత్ర' పేరుతో మరో నిరసనను నిర్వహించింది . ఈ నిరసన కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగ పాల్గొని వికలాంగులు ఎదుర్కొంటున్న సవాళ్లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేశంలో 6 కోట్ల మంది వికలాంగులు ఉన్నారని, అయితే వారికి సహాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఎత్తిచూపారు.

స్థానిక సంస్థల్లో వికలాంగులకు 5% సీట్లు రిజర్వ్ చేయాలని, ఉద్యోగాల్లో వారికి 3% రిజర్వేషన్‌ను కచ్చితంగా అమలు చేయాలని, వికలాంగులకు పింఛన్‌ను రూ.లక్ష నుంచి పెంచాలని మంద కృష్ణ మాదిగ పలు డిమాండ్‌లు చేశారు. 500 నుండి రూ. 1,500, వారికి షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు వంటి పథకాలు మరియు సబ్సిడీలను అందించడం, వికలాంగుల కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం, ఉచిత గృహం, విద్యుత్ మరియు రవాణా, భూ పంపిణీలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం, మరియు వికలాంగ ఉద్యోగులకు ప్రత్యేక భత్యాన్ని రూ. నుండి పెంచడం. 900 నుండి రూ. 1,500 వరకు పెంచడం జరిగింది. ఇందుకు ప్రధాన కార్యకుడ్కెన మందకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ లబ్దిపొందుతున్న వారు ఎన్నడు మరువరు.

## రాజకీయ జీవితం..

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణలో మంద కృష్ణ మాదిగ రాజకీయ ప్రయాణం అనేక ఎన్నికల ప్రయత్నాలతో గుర్తించబడింది. 2004 ఎన్నికలలో, అతను మధిర అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్రంగా పోటీ చేశాడు కానీ 25,635 ఓట్లు సాధించాడు, చివరికి రేసులో ఓడిపోయాడు. 2009లో, అతను మరోసారి మధిర అసెంబ్లీ నియోజకవర్గానికి ఈసారి త్రిలింగ ప్రజా ప్రగతి పార్టీ అభ్యర్థిగా పోటీ చేశాడు, కానీ 21,779 ఓట్లతో ఓడిపోయాడు. 2014లో తన సొంత పార్టీ అయిన మహాజన సోషలిస్ట్ పార్టీ సభ్యుడిగా వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసినప్పుడు అతని ఆకాంక్షలు కొనసాగాయి . అయితే, ఎంత ప్రయత్నించినా 20,425 ఓట్లు సాధించి మరోసారి ఓటమిని చవిచూశారు. మంద కృష్ణ మాదిగ రాజకీయ జీవితం పట్టుదలతో ఉంది, అయినప్పటికీ ఎన్నికల విజయం అంతంతమాత్రంగానే ఉంది.

సుప్రీంకోర్టు నుండి ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు సభ్యులచే వెలువడిన ఉత్తర్వులకు అనుకూలంగా వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలమే అమలు చేయుటకు కమిటీ వేస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం అతి త్వరలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్ల వర్గీకరణను అమలుకు ఏక సభ్య కమిషన్ చైర్మన్ నియమించి వర్గీకరణను వేగవంతం చేస్తుంది. రాజ్యాంగ పరిధిలో న్యాయంగా, ధర్మంగా ఎస్సీ వర్గీకరణ జరిగి 59 కులాలకు సమన్యాయం జరుగుటకు మరి ఎన్ని రోజులు లేవు. ఆ రోజు కొరకు అందరం ఎదురుచూద్దాం. వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అనుభవించే ప్రతి ఒక్కరి మదిలో మంద కృష్ణ మాదిగ ఎప్పటికి పదిలంగా ఉంటాడు.

# పెట్టుబడంటే తెలంగాణే..

(మొదటి పేజీ తరువాయి..)

ఏడాదిలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది దావోస్ డబ్ల్యూఈఎఫలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికారులు సీఎంకు ఆయా ప్రాజెక్టుల పురోగతిపై వివరణ ఇచ్చారు. 14 ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయని తెలిపారు. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయని, వీటిలో 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఏడు ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబుతో ఆయా కంపెనీల వారీగా పురోగతిని సీఎం చర్చించారు.

## విదేశాల్లో సుడిగాలి పర్యటనలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోసలో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యానివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోసలో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది.

# కౌశిక్‌రెడ్డి అరెస్ట్!

- హుజూరాబాద్ ఎమ్మెల్యే హైదరాబాద్‌లో అదుపులోకి
- కలెక్టరేట్‌లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై దాడికి
- యత్నించారంటూ కరీంనగర్‌లో కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదులు
- 4 కేసులు.. కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు పోలీసులు
- ఎమ్మెల్యే సంజయ్ వాంగ్మూలం తీసుకున్న పోలీసులు
- కౌశిక్‌పై అనర్హత వేటుకు స్పీకర్‌కు ఫిర్యాదు చేశా: సంజయ్
- కౌశిక్‌రెడ్డి అరెస్టును ఖండిస్తున్నాం: హరీశ్‌రావు
- అర్ధరాత్రి కరీంనగర్‌లో హైడ్రామా.. బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 13:



హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ లో కౌశిక్‌రెడ్డిపై ఆది, సోమవారాల్లో నాలుగు కేసులు నమోదయ్యాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళిక రూపొందించేందుకు కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతుండగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అడ్డుకొని, దాడికి యత్నించారని సంజయ్ పీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లయ్య, ఆర్డీవో కె.మహేశ్వర్, సుడా చైర్మన్ కూడా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కౌశిక్‌రెడ్డిపై నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో కరీంనగర్ పోలీసులు కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. రాత్రి 10.40 గంటలకు కరీంనగర్ తీసుకొచ్చారు. ఆయన్ను కరీంనగర్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉంచారు. ప్రాథమిక విచారణ అనంతరం వైద్య పరీక్షలు చేయించి, మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచనున్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టు సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని నినాదాలు చేశారు. కరీంనగర్‌లో అర్ధరాత్రి హైడ్రామా నడిచింది. పెద్దఎత్తున నిరసనకు దిగిన బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## వాంగ్మూలం ఇచ్చిన సంజయ్..

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సాయంత్రం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆయన పీఏ ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి పోలీసులు ఎమ్మెల్యే వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. అనంతరం ఆయన స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. తనపై దాడికి యత్నించి, దుర్భాషలాడిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశానని చెప్పారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో కౌశిక్‌రెడ్డి తనను దుర్భాషలాడారని, దాడి చేసేందుకూ యత్నించారని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ వివాదంపై నివేదిక తెప్పించుకొని పరిశీలిస్తానని స్పీకర్ చెప్పినట్లు సంజయ్ వివరించారు. తనను కౌశిక్‌రెడ్డి నెట్టివేశాడని, అసభ్యకరంగా ప్రవర్తించాడని చెప్పారు. తానెప్పుడూ ఏ వ్యక్తినీ దూషించలేదన్నారు. కౌశిక్‌రెడ్డి రాజకీయాల్లోకి రాకముందే ఆయనపై కేసులు ఉన్నాయని తెలిపారు. కౌశిక్‌రెడ్డికి బెదిరించడం అలావాటేనని, వరంగల్‌లో బెదిరించి సెటిల్‌మెంట్ చేశాడని ఆరోపించారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడాలని అనుకుంటే ఆయన ఆటంకం కలిగించాడన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసమే తనను గెలిపించారని, అభివృద్ధి చేయడం తన బాధ్యత అని చెప్పారు. కౌశిక్‌రెడ్డి దురుసు ప్రవర్తనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతో పనిచేస్తే ఇంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. తనను ప్రశ్నించే ముందు కౌశిక్‌రెడ్డి ఎన్ని పార్టీలు మారాడో గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. గతంలో బీఆర్ఎస్ చేరికలపై కేసీఆర్ క్షమాపణ చేబితే, తాను రాజీనామా చేస్తానని చెప్పారు. కాగా, జగిత్యాలలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చిత్రపటాన్ని గాడిదకు తగిలించి ఎమ్మెల్యే సంజయ్ అనుచరులు నిరసన తెలిపారు. అనంతరం కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం: హరీశ్

**కౌశిక్‌రెడ్డిని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే దాడులు, అడిగితే అరెస్టులు.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ 13 నెలల పాలనలో తెలంగాణ కక్షపూరిత రాజకీయాలకు నిలయంగా మారడం శోచనీయమన్నారు. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇపుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అణచివేతలు, నిర్బంధాలకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని హరీశ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి.. కాంగ్రెసలో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌కి దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలవాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సవాల్ విసిరారు.**





# ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గౌడ్

- కనువిందు చేస్తున్న దేశీయ, విదేశీ కైట్స్
- తీపి రుచులను ఆస్వాదిస్తున్న స్వీట్ లవర్స్
- ఆకట్టున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 13:
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను రాష్ట్ర రోడ్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి , మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రాంభించారు. తెలుగు ప్రజలందరికీ మంత్రులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కైట్ ఫెస్టివల్ 16 దేశాలకు చెందిన



40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్ల్లు, వివిధ రాష్ట్రాల నుంచి 60 మంది కైట్ ప్లయర్లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డా. వెన్నెల గద్దర్, రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, పర్యాటక శాఖ సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్. డి. సోలంకి, క్లిక్, కన్వీనర్ లిబి బెంజిమన్, దేశీయ, అంతర్జాతీయ క్లైట్ ప్లయర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

**వాహనదారులకు మంత్రి సీతక్క హెచ్చరిక**

ఆసిఫాబాద్,ఫోకస్ న్యూస్, జనవరి13
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహనదారలు రోడ్డు భద్రత గురించి తెలుసుకోవాలి అన్నారు. బీర్లకు, బార్లలో ఖర్చు చేస్తున్నారు.. కానీ ప్రాణానికి రక్షణనిచ్చే హెల్మెట్ కోసం మాత్రం ఖర్చు చేయడం లేదని వాపోయారు. జిల్లాలో గత ఏడాదిలో 213 మంది చనిపోయారు.. మనతో పాటు మనల్ని నమ్ముకున్న వాళ్లు ఉంటారు.. అందుకే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి సీతక్క తెలిపారు. ఇక, వాహనాలు ఎక్కి డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదు.. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదు అని సీతక్క సూచించారు. అలాగే, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడించింది. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, మితిమీరి వేగంతో వెళ్లరాదు అని పేర్కొన్నారు. దీంతో పాటు వాహనదారులు రోడ్డు మీదకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గిపోతాయని మంత్రి సీతక్క చెప్పారు.



## భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఫోకస్ న్యూస్,జనవరి13
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే భోగి పండుగను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేసి సందడి చేశారు. సామాన్య ప్రజలతోపాటు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంట్లో భోగి సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్, పట్లోల్ల కార్తిక్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## డీసీఎం వ్యాన్‌ను ఢీ కొట్టిన కారు

**ఒకరు మృతి.... నలుగురు తీవ్ర గాయాలు**

పెద్దపల్లి నేటి ఫోకస్ న్యూస్ జనవరి13
పెద్దపల్లి జిల్లాలో పండుగపూట విషాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే... జిల్లాలోని గోదావరిఖని ఇందిరా గాంధీ చౌరస్తా వంక బెండు వద్ద ఆగి ఉన్న వ్యానును ఢీ కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భర్తను చంపిన ఇద్దరు భార్యలు

సూర్యాపేట, నేటి ఫోకస్ న్యూస్ జనవరి 13
భర్తను ఇద్దరు భార్యలు కలిసి ఘోరంగా హత్య చేసిన సంఘటన చివ్వెంల మండలం గుర్రంతండాలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుర్రంతండాకు చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. ఇక భర్తపై కక్ష పెంచుకున్న భార్యలు.. అతన్ని అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. దీంతో గుట్టుచప్పుడు కాకుండా ఆదివారం అర్ధరాత్రి రోకలి బండతో కొట్టించంపారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులను అప్రమత్తం చేశారు. పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. భర్తను చంపిన ఇద్దరు భార్యలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హామీలు అమలు చేసే వరకు పోరాడుతాం : మాజీ మంత్రి జోగురామన్న

ఆదిలాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి 13
కేవలం అధికారంలోకి రావటానికే మాత్రమే హామీలు గుప్పించి ఇప్పు డు హామీలు అమలు చేయడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తూనే ఉంటామని తెలిపారు. సోమవారం రైతు భరోసా కింద రూ.15000 అందజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో అదిలాబాద్ బస్టాండ్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాట తప్పి మోసం చేసిందని జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు.

## వివాదరహితుడు, అతి సౌమ్యుడు మందా జగన్నాథం

**మంద జగన్నాథానికి నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్,ఫోకస్ న్యూస్,జనవరి13
వివాదరహితుడు, అతి సౌమ్యుడు మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు మంద జగన్నాథం అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంద జగన్నాథ: పార్థివ దేహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మందా జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. జగన్నాథం మంణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయింది. ఆయన పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. నాలుగు సార్లు ఎంపీగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. వివాదరహితుడు, సౌమ్యుడైన మందా జగన్నాథం.. తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం అని కేటీఆర్ కొనియాడారు. గత కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో జగన్నాథం బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరి తిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతి చెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు.

## కోడి పందాలను ప్రారంభించిన డిప్యూటి స్పీకర్

విజయవాడ.నేటి ఫోకస్ న్యూస్ జనవరి13
సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని సూరంపల్లి, రామవరప్పాడు, అంపాపురంలో వీటిని నిర్వహించారు. పల్లెల్లోని బరుల్లోనూ పందేలు ఏర్పాటు చేశారు. వీటిని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. నందిగామ, చందర్లపాడులో ఈ పోటీలు సాగుతున్నాయి. కంచికచర్ల మండలం గండేపల్లి వద్ద టెంట్లు ఏర్పాటు చేసి భారీ ఎత్తున పందేలు నిర్వహిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడి పందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ప్రారంభించారు.

## కేరళ స్వతంత్ర ఎమ్మెల్యే అన్వర్ రాజీనామా

తిరువనంతపురం,నేటి ఫోకస్ న్యూస్ జనవరి13
కేరళలోని నిలంబూర్ నియోజకవర్గానికి చెందిన స్వతంత్ర ఎమ్మెల్యే పి.వి. అన్వర్ రాజీనామా చేశారు. సోమవారం కేరళ స్పీకర్ ఎ.ఎన్.శ్యాంసీర్‌కి తన రాజీనామా లేఖను అందజేశారు. కోల్‌కతా టిఎంసి నేతలతో సమావేశమైన కొద్ది రోజుల అనంతరం అన్వర్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కేరళలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తానని అన్వర్ చెప్పారు. అయితే టిఎంసి సభ్యత్వాన్ని ఆమోదిస్తున్నారా లేదా అనే వివరాలను వెల్లడించకుండా దాటవేశారు. తన అసెంబ్లీ సీటును కోల్పోవడంతో పాటు ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చట్టపరమైన చర్యలను తప్పించు కునేందుకు ఈ వివరాలను వెల్లడించకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కేరళ స్టూడెంట్స్ యూనియన్ (కెఎస్‌యు) నేతగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన అన్వర్ కాంగ్రెస్‌లో చేరారు. 2005లో కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి కె. కరుణాకరన్‌కి చెందిన డెమోక్రటిక్ ఇందిరా కాంగ్రెస్ (కరుణాకరన్)తో పొత్తు పెట్టుకున్నారు. అనంతరం ఎల్‌డిఎఫ్‌తో చేతులు కలిపారు. అధికార ఫ్రంట్ స్వతంత్ర అభ్యర్థిగా నిలంబూర్ నుండి రెండుసార్లు గెలిచారు.

# మందా జగన్నాథం మరణం యావత్ సమాజానికి తీరని లోటు

**భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి జూపల్లి, మంద కృష్ణ మాదిగ, పొన్నం, ప్రజా ప్రతినిధులు,**





ఫోకస్ న్యూస్, హైదరాబాదు కంటోన్మెంట్ జనవరి 13:
మాజీ ఎంపీ మందా జగన్నాథం భౌతికకాయానికి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, రాజయ్య, మధుయాస్కి గౌడ్, సంపత్ కుమార్, ప్రజా ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని చంపాపేటలోని మందా జగన్నాథం నివాసంలో ఆయన పార్థివదే హానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను బారు ఓదార్చి, ధైర్యం చెప్పారు. జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... తన సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఆయన మరణం తీరని లోటని మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వాసిగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మంద కృష్ణ మాదిగ మాట్లా డుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంటులో చట్టం చేయాలని ఎంతో కృషి చేశారని, ఢిల్లీలోని ఆయన నివాసాన్ని ఎమ్మార్పీఎస్ కార్యాలయంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా నేతలు అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# తెలుగు ప్రజలకు సిఎంల శుభాకాంక్షలు

**సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాబు, రేవంత్**

హైదరాబాద్,ఫోకస్ న్యూస్,జనవరి13
కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ



అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్ చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని' ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు.

# జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

**భోగిమంటలు వెలగించిన మంత్రి నాదెండ్ల**

గుంటూరు,,ఫోకస్ న్యూస్,జనవరి13
తెనాలిలోని జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.. జన సేన పార్టీ కార్యాలయంలో భోగి మంటలను వెలిగించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. భోగి వేడుకల్లో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఆనందంతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నాం.. గత నాలుగైదు సంవత్సరాలుగా ఇబ్బంది పడు తున్న రైతాంగానికి కూటమి ప్రభుత్వం అం డగా నిలబడిందన్నారు.. గత ప్రభుత్వం రైతు లకు బకాయి పెట్టిన 1674 కోట్ల బకా యిలను కోటం ప్రభుత్వం రాగానే వారి ఖాతా లో జమ చేశాము.. రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే వారి ఖాతా ల్లో నగదు జమ చెయ్యటం ద్వారా ముందు గానే



సంక్రాంతి వచ్చిందని భావన రైతులు వ్యక్తం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల అద్భుతంగా పనిచేసినందుకు గర్వపడుతున్నాం అన్నారు మంత్రి మనోహర్.. 6830 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేయటమే కాక 94 శాతం రైతుల ఖాతాల్లో నగదు చెల్లించాం అన్నారు.. గుంటూరు జిల్లాలో గత ప్రభుత్వం కేవలం 4000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం సుమారు 70 వేల మెట్రిక్ టన్నులు కొను గోలు చేశామన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. పట్టుదలతో రాబోయే ఐదేళ్లలో రైతా ంగం అద్భుతంగా ఉంటారని.. వారికి అం డగా నిలబడతామన్నారు.. ఇక, పార్టీ కార్యా లయంలో సంక్రాంతి సంబరాలు మిత్రులు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉంద న్నారు.. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధితో ముందుకు వెళ్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు..